APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్
నిజం దాగదు.. వార్త ఆగదు
తెలుగు దినపత్రిక

మంగళవారం 31-12- 2024

సంపుటి : 16 | సంచిక : 55 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 5 | వెల : రూ. 4

epaper.expresstelugudaily.com

## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత
- డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం
- అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు



**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మిగతా 2లో..

## రైతుబంధు ఇవ్వాలన్న కనీస సోయి కాంగ్రెస్‌కు లేదు

- రైతు కూలీలకు సాయం చేస్తానని మాట మార్చిండ్రు
- రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు
- ప్రతీ ఐదు గంటలకొక మహిళ కిడ్నాప్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలను కన్నబిడ్డలను చూసుకున్నట్లుగా చూసుకున్నారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని.. రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. రైతు కూలీలకు కూడా సాయం చేస్తామన్న ప్రభుత్వం.. ఇప్పటికీ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని.. రాష్ట్రంలో ప్రతీ మూడు గంటలకు మహిళలపై ఒక అత్యాచారం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఐదు గంటలకు ఒక మహిళా కిడ్నాప్ అవుతోందని.. మహిళా భద్రత మిగతా 2లో..

## పెరుగుతున్న టెక్నాలజీతో రూపం మార్చుకుంటున్న నేరం

అందుకు అనుగుణంగా పోలీసులకు అత్యాధునిక శిక్షణ

సచివాలయంలో సమీక్షించిన మంత్రి అనిత



2లో

## కుంభమేళాకు ప్రత్యేక రైలు ప్యాకేజీలు

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లాలనుకునే వారికి దక్షిణమధ్యరైల్వే గుడ్ న్యూస్ తెలిపింది. ఇప్పటికే ప్రయాగ్ రాజ్ లో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. గంగా.. యమునా.. సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో స్నానం చేస్తే జన్మ .. జన్మల పాపాల నుంచి విముక్తి లభిస్తుందని హిందువులు నమ్ముతుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లే భక్తులకు ఐఆర్‌టిసి ప్రత్యేక ప్యాకేజీని ప్రవేశపెట్టింది. కుంభమేళా టూర్ ప్యాకేజీలో మిగతా 2లో..

## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పివి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్నతీర్మానానికి ఆమోదం
- పివికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కెటిఆర్



2లో

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

ఆర్‌డిఐలో కీలక సంస్కరణ చేశారన్న పొన్నం



**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవిత చరిత్ర తెలిపేలా స్మారకం ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ మన్మోహన్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఇటీవల మరణించిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా భేటీ అయ్యింది. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తం మెచ్చిన ఆర్థిక వేత్త మిగతా 2లో..

## మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి



భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం

ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సిఎం రేవంత్

మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్ఆర్ఎంను ప్రారంభించారు. మిగతా 2లో..



## హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల

మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్

ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి

తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మిగతా 2లో..

## దేశ ఆర్థిక వ్యవస్థకు దవ, దిశ చూపిన దార్శనికుడు

మన్మోహన్‌కు నివాళి కార్యక్రమంలో హరీష్ రావు

స్కిల్ వర్సిటీకి పివి పేరు పెట్టాలని డిమాండ్



2

## ప్రజలను ఆకట్టుకునేందుకు కేజ్రీవాల్ విశ్వ ప్రయత్నాలు

అర్చకులకు రూ. 18 వేల వేతనం ఇస్తామని ప్రకటన



2

## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా

కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్




2

## అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు

సీఎం యోగి ఆదిత్యనాథ్ నివాసం కింద శివలింగం

**లక్నో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికార నివాసం కింద శివలింగం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా తవ్వకాలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని రోజుల కిందట సంభాల్‌లో మొఘల్ కాలం నాటి మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు జరిగాయి. ఈ ఘర్షణలో పలువురు మరణించగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ సంఘటన తర్వాత సంభాల్‌లో పలు చోట్ల తవ్వకాలతోపాటు మిగతా 2లో..




## ఏపీకి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు

క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ

ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**అమరావతి,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీలో పలు ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబు రూపకల్పన చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఏపీకి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. పెట్టుబడులు ఏపీకి రావడం వల్ల 2,63,411 మందికి ఉద్యోగ, మిగతా 2లో..



## రూపాయి విలువ పడిపోతున్నా పట్టింపేది


ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు

**న్యూఢిల్లీ,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రూపా యి విలువ క్షీణతను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. యూపీఏ పాలనలో రూపాయి విలువ పడిపోయి నప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ ప్రవర్తించిన తీరును గుర్తు చేసింది. ఇప్పుడు ఈ విషయంలో ఆయన వద్ద ఎటువంటి మాటలు లేవని విమర్శిం చింది. 'అమెరికా డాలరుతో పోలిస్తే మన దేశ కరెన్సీ రూపాయి విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి మిగతా 2లో..

## ఖమ్మం సర్వతోముఖాభివృద్ధికి కృషి

వైద్య,విద్యారంగంలో మోడల్‌గా నిలుపుతా | ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణానికి కృషి | మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**ఖమ్మం,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వైద్య, విద్యా రంగంలో మోడల్‌గా నిర్మాణం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగర వాసులకు పర్యాటక ఆహ్లాదం కోసం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం నగరం చుట్టూ నేషనల్ హైవేలతో రింగ్ రోడ్ నిర్మాణానికి వెసులుబాటు కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్ ఓ.అర్.ఆర్ మాదిరిగా ఖమ్మానికి రింగ్ రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించారు. ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం మారుతుందని అన్నారు. మిగతా 2లో..



# హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల

(మొదటిపేజీ తరువాయి)
మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయనను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఆయన తండ్రి యుగంధర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన కొంత కాలం క్రితం చనిపోయారు. లో ప్రొ÷ల్ ఇష్టపడే సత్య నాదెళ్ల ఎక్కువ హంగామా చేయరు. హైదరాబాద్ వచ్చిన విషయం తెలియడంతో ప్రభుత్వ పెద్దలు ఆయనను కలవాలని ఆసక్తి చూపించడంతో అంగీకరించినట్లుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈవోగా అధికారికంగా పర్యటనలకు గతంలో వచ్చారు. అప్పుడు నేరుగా మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డీకి వెళ్లి ఉద్యోగులతో సమావావేశాలు నిర్వహించేవారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. సత్య నాదెళ్లతో జరిగి సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ హయాం నుంచి తెలంగాణలో పెట్టుబడులు, ఇతర అంశాల్లో కీలకంగా వ్యవహరించి సీనియర్ అధికారి జయేష్ రంజన్ కూడా వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వెళ్లారు. సాఫ్ట్ వేర్ రంగంలో తెలంగాణలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులు, ఏఐ సిటీ నిర్మాణం, ఫోర్త్ సిటీ వంటి వాటిపై ముఖ్యమంత్రి సత్యనాదెళ్లకు వివరించినట్లుగా తెలుస్తోంది. వాటిని సక్సెస్ ఫుల్ చేయడంలో నాదెళ్ల సలహాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.



## రైతుబంధు ఇవ్వాలన్న కనీస సోయి కాంగ్రెస్‌కు లేదు

(మొదటిపేజీ తరువాయి)
కోసం కేసీఆర్ షీటీమ్స్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు పోలీసులు కాంగ్రెస్ నేతలు చుట్టూ తిరగడం తప్పా.. ఏం చేయడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పోలీసులు పీపుల్స్ ఫ్రెండ్లీగా ఉండేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ జరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడం దారుణమని.. సీఎం రేవంత్ రెడ్డి మహిళా భద్రతపై ప్రత్యేకంగా సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగమంటూ తిరుగుతుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనట్లు రెండు పెద్ద ఎన్ కౌంటర్లు జరిగాయని.. తుపాకీ మోతలు ఉండవద్దన్న లక్ష్యంతో పరిపాలన చేసిన వ్యక్తి కేసీఆర్ అని.. ఇవాళ రేవంత్ రెడ్డి శాంతి భద్రతలకు భగ్నం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు మాత్రం విడుదల చేసిందని.. రైతులను నరకయాతన పెట్టడానికి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం రీసర్వే చేసే ముందు భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూముల రీసర్వే పేరిట ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద రాయన్న నమ్మకం ప్రజలకు, రైతులకు లేదని.. కాంగ్రెస్ పై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)
స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించ నున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

(మొదటిపేజీ తరువాయి)
మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఉన్నత స్థానాల్లో ఉన్నప్పటికీ.. ఆయన ఎప్పుడు నిరాడంబరంగా జీవించేవారని.. పార్లమెంట్‌కు కూడా మన్మోహన్ సింగ్ లంచ్ బాక్స్ తెచ్చుకునేవారని చెప్పారు. దేశంలో నోట్లు రద్దు చేస్తే భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని మన్మోహన్ సింగ్ ఎప్పుడు చెప్పేవారని.. కేంద్ర ప్రభుత్వం 2016లో నోట్లు రద్దు చేసిన తర్వాత మన్మోహన్ సింగ్ చెప్పిందే నిజమైందని.. దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. రెండేళ్ల కిందట 92 ఏళ్ల వయసులోనూ మన్మోహన్ సింగ్ ధర్నా చేశారని .. అప్పుడు తనకు ఆయనను కలిసే అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాది చేసుకున్నారు. మన్మో హన్ సింగ్ ఆర్బీఐలో అనేక మార్పులు తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన... కరీంనగర్ ముద్దుబిడ్డ పీవీ ఆధ్వర్యంలో మన్మోహన్ ఆర్థిక మంత్రి అయ్యారని చెప్పారు. మన్మోహన్ తో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందన్నారు పొన్నం. మోడల్ స్కూల్ వ్యవస్థను మన్మోహన్ తీసుకొచ్చరని చెప్పారు. గ్లోబలైజేషన్ తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు పొన్నం. ఆర్టీఐ చట్టంతో పారదర్శకతకు పెద్దపీట దక్కిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన్మోహన్ సింగ్ 90 ఏళ్ల వయసులో వీల్ చైర్ లో వచ్చి రాజ్యసభలో ఓటు వేశారని గుర్తు చేశారు పొన్నం.

## అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)
ఇళ్ల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, అఖిలేష్ యాదవ్ సోమవారం దీని గురించి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం తన వైఫల్యాలు కప్పిపుచ్చడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి పలు ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతోందని ఆయన విమర్శించారు. అమాయకుల ఇళ్లను బుల్డోజర్లతో అక్రమంగా కూల్చివేస్తున్నారని ఆరోపించారు. 'సీఎం అధికార నివాసం కింద కూడా శివుడి రూపాన్ని సూచించే స్థూపాకార శివలింగం ఉందని మేం భావిస్తున్నాం. అక్కడ కూడా తవ్వకాలు జరుపాలి' అని అన్నారు. మరోవైపు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శివలింగం గురించి ఇలా మాట్లాడటం సిగ్గుచేటని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా విమర్శించారు.

## దేశ ఆర్థిక వ్యవస్థకు దవ,దిశ చూపిన దార్శనికుడు

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయనపై పీవీ నరసింహా రావు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయలేదని చెప్పారు. లైసెన్స్ రాజ్, పర్మిషన్ రాజ్, కోటా రాజ్ విధానాలకు మన్మోహన్ స్వస్తి పలికారని తెలిపారు. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సభ నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగినట్లు వార్తలొచ్చాయి. కానీ ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్‌పై ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని గుర్తుచేశారు. మన్మోహన్ సింగ్ జీవితం దేశ సేవలో ధన్యమైందని చెప్పారు. ఆయన సేవలను గుర్తుంచుకునేలా ప్రభుత్వాలు ఏం చేసినా బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని వెల్లడించారు. పీవీ ఖ్యాతిని చాటేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని, స్కిల్ వర్సిటీకి నరసింహారావు పేరు పెట్టాలని ప్రతిపాదించారు.

## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

**కరీంనగర్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చెడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మిషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమిషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## రూపాయి విలువ పడిపోతున్నా పట్టింపేది

(మొదటిపేజీ తరువాయి)
(85.27)కి చేరుకుంది. దీనిపై కేంద్రం స్పందించడం లేదు. 2014లో ఇదే అంశంపై నాడు గుజరాత్ సీఎంగా ఉన్న మోదీ యూపీఏ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. యూపీఏ ప్రభుత్వం దేశ రక్షణ, రూపాయి విలువ గురించి పట్టించుకోవడం లేదని నాడు ఆయన ఆరోపించారు' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ (ఏజీతిసజీప ళీజీపఱబర) గుర్తు చేశారు. 'నాడు ఆయన చేసిన వ్యాఖ్యలను మరోసారి గుర్తు చేస్తున్నాం. సంక్షోభాలు వస్తాయి. ఆ సమయంలో ప్రభుత్వం నిస్సహాయంగా ఉంటే సంక్షోభం తీవ్రంగా మారుతుంది. ఇప్పుడు దేశ పాలకులు రక్షణ, రూపాయి విలువ పతనం గురించి ఆలోచించడం లేదు.

## కుంభమేళాకు ప్రత్యేక రైలు ప్యాకేజీలు

(మొదటిపేజీ తరువాయి)
8 రోజుల ( 7 రాత్రులు) పర్యటనలో మూడు పుణ్య క్షేత్రాలను సందర్శించుకోవచ్చు. సికింద్రాబాద్ నుంచి బయలు దేరే ఈరైలు తెలుగు రాష్ట్రాల మీదుగా కాశీ.. అయోధ్య.. ప్రయాగ్ రాజ్ వెళ్తుంది. జనవరి 19 తేదీన సికింద్రాబాద్ లో ఈ ట్రైన్ ప్రారంభమవుతుంది. ఈ ట్రైన్ లో మొత్తం 576 సీట్లు ఉండగా వాటిలో స్లీపర్ 320.. థర్డ్ ఏసీ 206.. సెకండ్ ఏసీ 50 ఉన్నాయి. సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్లలో బోర్డింగ్.. డీబోర్డింగ్ కు అవకాశం ఉంటుంది.

# మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

(మొదటిపేజీ తరువాయి)
ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ౹÷నాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చు కున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు.

## ఏపీకి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)
ఉపాధి అవకాశాలు దొరకనున్నాయి క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ కడుతన్నాయి. ఎస్ఐపిఎస్ సమావేశంలో పెట్టుబడులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీవైపు పయనిస్తుందని తెలిపారు. ఏపీ ఆ దిశగా ఆలోచనలు చేయాల్సి ఉందన్నారు. యూనిట్ విద్యుత్ ధర రూ.5.18 నుంచి రూ.4.80కు తగ్గించడం లక్ష్యమని చెప్పారు. యూనిట్ విద్యుత్ ధర తగ్గించేందుకు వినూత్న యోచనలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో విద్యుత్ రంగంలో వినూత్న మార్పు చూస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో ప్రజాభిప్రాయానికి తగ్గట్టే పాలన ఉంటుందని తెలిపారు. అధికారులు తమ పనితీరుతో ప్రజలను మెప్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. దీంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు దేశ, విదేశీ కంపెనీలు సైతం క్యూ కట్టాయి. అందులోభాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి లూలు సంస్థ వెళ్లి పోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తన సంస్థలను ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. అయితే వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి వచ్చింది లేదు. అలాగే లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు తరలి వెళ్లారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గ్రహించారు.

## ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి కృషి

(మొదటిపేజీ తరువాయి)
తన చిరకాల కోరిక గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడమని ఉద్ఘాటించారు. వచ్చే ఆగస్ట్ 15వ తేదీ నాటికి యాతాల కుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి, అశ్వారావుపేటకు సాగునీరు అందిస్తామని తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి నీళ్లు వస్తాయని తెలిపారు. సీతమ్మ సాగర్ పూర్తయితే పోలవరం టూ సీతమ్మ సాగర్ అక్కడ నుంచి సమ్మక్క సాగర్ ఆ తర్వాత మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజ్ వరకు నౌకాయానం ప్రతిపాదన ఉందని అన్నారు. 500 ఎకరాల్లో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను ఏకో పార్క్‌లా అభివృద్ధి చేస్తామని అన్నారు. చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లాపై రోప్ వే ఏర్పాటు చేస్తామన్నారు. లకారం ట్యాంక్ బండ్ వద్ద శిల్పారామం ఏర్పాటు ప్రతిపాదన ఉందని చెప్పారు. మున్నేరు వరద గండం లేకుండా రూ.700 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మాణం చేస్తామని తెలిపారు. రూ.220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు కోసం డ్రైనేజ్ నిర్మాణం చేపట్టామన్నారు. రఘునాథపాలెం దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ సాగర్ కెనాల్‌పై లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి రోజున మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తన పదవి కాలంలోనే పూర్తి చేయాలనేది తన కోరిక అని ఉద్ఘాటించారు. ప్రకాశ్ నగర్ మున్నేరు హై లెవల్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరానికి కేబుల్ బ్రిడ్జి ఐకానిక్‌గా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రికి రైల్వేలైన్ ఏర్పాటుతో భక్తులకు, పర్యాటకులకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుపై నిపుణులు నివేదిక తయారు చేస్తున్నారని చెప్పారు.

# మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళు లర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్దాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శిలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు.

## ప్రజలను ఆకట్టుకునేందుకు కేజ్రీవాల్ విశ్వ ప్రయత్నాలు

**ఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజలను ఆకట్టుకునేందుకు కీలక హామీలు ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కీలక ప్రకటన చేశారు. ఆలయాలు, గురుద్వారాల్లో పనిచేసే పూజారులు, గ్రంథీలకు కేజ్రీ వరాల జల్లు కురిపించారు. తాము అధికారంలోకి వస్తే.. వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందజేస్తామని ప్రకటించారు. సోమవారం కేజ్రీవాల్ విలేకరులతో మాట్లాడుతూ.. 'పురోహితులు, గ్రంథీలు మన ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజానికి వారు నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోవడం లేదు. మేం అధికారంలోకి వస్తే వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందిస్తాం' అని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ రేపటి నుంచే ప్రారంభం అవుతుందని కేజ్రీ వెల్లడించారు.

## పెరుగుతున్న టెక్నాలజీతో రూపం మార్చుకుంటున్న నేరం

**అమరావతి,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** టెక్నాలజీ పెరుగుతూ నేర స్వరూపం మార్చుకుంటున్న నేపథ్యంలో పోలీసులకు తగిన శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై సమాలోచనలు చేస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఏపీ సచివాలయంలో సోమవారం సమీక్ష సమావేశం జరిగింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి హోంమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధుల గురించి ఈ సమావేశంలో చర్చించారు. పోలీస్, అగ్నిమాపక సేవలు, జైళ్లు, విపత్తునిర్వహణ, జిల్లా సైనిక సంక్షేమానికి సంబంధించిన కేంద్ర పథకాల నిధులు రాబట్టడంపైనా మాట్లాడారు. కేంద్ర హోం శాఖకు చెందిన పార్లమెంటరీ కమిటీలో సభ్యుడిగా ఎంపీ కేశినేని శివనాథ్ ఉన్నారు. పోలీస్,౹÷ర్ సర్వీస్, జైళ్లు, డిజాస్టర్ మేనేజ్మెంట్, జిల్లా సైనిక్ వెల్ఫేర్‌కి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చించారు. ఈ సమీక్షకు హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి , ఐజీ విజయకుమార్, 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎస్ఐబీ, గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, డీజీ౹÷ర్ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడైర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌లు, జైళ్ల అభివృద్ధి ఇంకా జరగాల్సి ఉందని..అలాగే రాష్ట్రానికి గ్రేహౌండ్స్, అప్పా సంస్థలు రావాల్సి ఉందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం నుంచి 118 సంస్థలు రావాల్సి ఉందని... ఈ అంశాలపై దృష్టి పెటామని అన్నారు.




# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పండరి నాథ్ రెడ్డిని పరామర్శ

- మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహీర్ మండలంలో రాజనెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండరి నాథ్ రెడ్డి,ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి దగ్గర విశ్రాంతితీసుకుంటున్న విషయం తెలుసుకోని వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామలింగారెడ్డి,సాంసన్,అడవి రెడ్డి,మణికప్ప,బాబు రెడ్డి, వీరరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# న్యూ ఇయర్ వేడుకల పేరుతో ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- జోగిపేట సిఐ అనిల్ కుమార్



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా,అందోల్ నియోజకవర్గం అందోల్ మండలంలో జోగిపేట్ కేంద్రంలో సోమవారం సీఐ అనిల్ కుమార్, మాట్లా డుతూ.. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పేరుతో మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు.అదేవిధంగా రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ కేక్ కట్టింగ్ చేయరాదన్నారు.ఈ కొత్త సంవత్సరం సందర్భంగా ఎవరైనా రోడ్ల మీద కానీ,గల్లిలలో కానీ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కేసు నమోదు చేసి జైలుకు పంపుతమన్నారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తెలిపారు.ఈ కొత్త సంవత్సరం వేడుకలు ఇంట్లోనే వారి వారి కుటుంబాలతో కలిసి జరుపుకోవాలని కోరారు.ప్రతీ ఒక్కరూ కూడా ఈ కొత్త సంవత్సరంలో సుఖ సంతోషంతో ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు క్షేమంగా ఉండాలని అన్నారు.మండల ప్రజలందరికీ అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని ముర్కుంజల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బాబురావు నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు సిర్గాపురం మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోటా ఆంజనేయులు సేటు,మాణిక్ రెడ్డి,మాజీ సర్పంచ్ సాయిలు,బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు సాయ గౌడ్,కంగ్టీ మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు జ్ఞానేశ్వర్ కురుమ, నారాయణరెడ్డి,సాయిరెడ్డి, బాల్ రెడ్డి,విజయరావు,పండ్లిక్ గౌండ సాయి,గౌండ దత్తు సాగర్,మారుతి,గంగారం,కృష్ణ తదితరులు ఉన్నారు.

# కంగ్టిలో ఎల అమావాస్య ప్రత్యేకమైన పండుగ ఆనందంగా రైతు కుటుంబాలు





**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని గ్రామాలలో సోమవారం నాడు రైతులు ఏల అమావాస్య పండగను కర్నాటక సరిహద్దులో ఘనంగా జరుపుకున్నారు.ఈ రోజు తెల్లవారుజామున నిద్రలేచిన తర్వాత రైతులు తమ ఇళ్లలో కొన్ని ప్రత్యేక వంటకాలను తయారు చేసి...వారి పొలంలో దేవతలకు నైవేద్యాన్ని సమర్పించి...అందరు కలిసి భోజనాన్ని ఆరగిస్తారు.ఈ పండగ లో చిన్న పిల్లలు గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందంతో ఆడుకుంటారు అదేవిధంగా చెట్లకు ఊయలలు కట్టి ఊగియాడుకుంటారు. ఎంతో మంచిగా పచ్చని పంటపొలాల మద్యన హాయిగా గడుపుతారు.సంగారెడ్డి జిల్లా కంగ్టి గ్రామంలో ఒక వృద్ధ రైతు తన పొలంలో ప్రార్థనలు చేస్తున్నాడు.జరుపుకున్నారు.ఈ రోజు కుటుంబ సభ్యులతో కలిసి తమ తమ క్షేత్రాలకు వెళ్లి, పండించిన జొన్న పంటలను ఉపయోగించి ఒక చిన్న గుడిసెను నిర్మించి తర్వాత,కుటుంబానికి చెందిన మహిళ లక్ష్మీ దేవతకు ప్రార్థనలు చేస్తారు.

# ఘనంగా ఇంతియాజ్ బాబా జన్మదిన వేడుకొలు

- బుడగజంగం మండల అధ్యక్షుడు వానరాశి బీమయ్య



**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చౌడాపూర్ మండల కేంద్రంలో విరాపూర్ గ్రామ యువ నాయకుడు ఇంతియాజ్ బాబా జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేపించిన బుడగ జంగం మండల అధ్యక్షుడు వానరాశి బీమయ్య మాట్లాడుతూ..వంద సంవత్సరాలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పత్రిక మిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# లగచర్ల రైతులపై ప్రభుత్వ దమనకాండను ఆపాలి







- లగచర్లలో జరిగిన బహిరంగ సభలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్
- గిరిజన రైతుల భూముల జోలికికోస్తే తీవ్ర పరిణామాలుంటాయి
- గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్ హెచ్చరిక

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సోమవారం లగచర్ల ప్రాంతంలోని హకీంపేట కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతులకు అండగా బహిరంగ సభను నిర్వహించారు.ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు వీరభద్రం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, డిజి నరసింహారావు,తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాం నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు,సిపిఎం జిల్లా కార్యదర్శి మహిపాల్, ఎం.వెంకటయ్య,చంద్రయ్య,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్,అడ్వకేట్ ఆర్.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ..లగచర్ల రైతులకు అండగా వామపక్ష పార్టీలు గిరిజన ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాటం చేయడం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయడానికి వెనక్కు తగ్గిందని అన్నారు. ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయడం లేదని ఒకవైపు చెబుతూనే మరోవైపు ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో లగచర్ల ప్రాంతంలో గిరిజనులు, పేద రైతుల భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం పోలీసు నిర్బంధం ద్వారా భయపెట్టి దౌర్జన్యంగా లాక్కోవడానికి ప్రయత్నిస్తే సిపిఎం పార్టీ మీకు అండగా మరో పోరాటానికి సిద్ధమవుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మగచర్ల ప్రాంతంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను బేసరుతుగా ఎత్తివేయాలని,జైల్లో ఉన్న రైతులను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాం నాయక్, మాట్లాడుతూ..అభివృద్ధి పేరుతో గిరిజనుల భూములే ఎందుకు ప్రభుత్వం లాక్కుంటుందని ప్రశ్నించారు.కొడంగల్ ప్రాంతంలో దొరలు,భూస్వాములు, ముఖ్యమంత్రి బంధువులకు వందలాది ఎకరాల భూములు ఉన్నాయని వాటిలో పరిశ్రమలు పెట్టడానికి ఎవరు అభ్యంతరం చెప్పారని అన్నారు.అమాయక లంబాడి గిరిజనులను భయపెట్టి, అక్రమ కేసులు పెట్టి భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. లగచర్ల రోటిబండ తండా,పులిచెర్లకుంట తండా,హకీంపేట తండాలలో ఇప్పటికీ పోలీసు నిర్బంధం కొనసాగుతున్నదని ఆరోపించారు. తండాలలో మగవాళ్ళు ఎవరు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి ఏర్పడిందని కనబడితే అక్రమ కేసులు పెడుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత నిర్బంధం కొనసాగించిన గిరిజనులు పేదలు ఒక్క గుంట భూమి కూడా వదులుకోవడానికి సిద్ధంగా లేరని అన్నారు.జాన్ వెస్లీ,ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ.. లగచర్ల ప్రాంతంలో పేదలు,దళితులు,గిరిజన రైతులు తమ భూములు కాపాడుకునేందుకు వీరోచితంగా పోరాడి విజయం సాధించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే ఉద్యమస్ఫూర్తితో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.బహిరంగ సభ అనంతరం హకీంపేట నుండి పెద్ద ప్రదర్శన నిర్వహించి లగచర్ల భూ పోరాటంలో జైలుకు వెళ్లి విడుదలైన రైతులకు సన్మానం చేశారు.

# హుమ్నాపూర్ గ్రామ నిరుపేద మహిళ రైతులు కాస్తులో ఉన్న భూమికి పట్టాలు వెంటనే ఇవ్వాలి





- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- కెవిపిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

**సంగారెడ్డి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** హుమ్నాపూర్ గ్రామ పేదలు గత 35 ఏళ్లుగా కాస్తులో ఉన్న ప్రభుత్వ భూమికి వెంటనే పట్టాలు ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం న్యాల్కల్ మండలం హుమ్నాపూర్ గ్రామ పేదల రైతులు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి ప్రజావాణి లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. హుమ్నాపూర్ గ్రామంలో 25 నిరుపేద మహిళా రైతు కుటుంబాలు సర్వే నంబర్31లో 21ఎకరాల భూమిలో 35 ఏళ్లుగా పండ్ల చెట్ల పెంపకం చేస్తూ ఇతర పంటలు వేసుకొని వ్యవసాయం చేస్తూ. .జీవనోపాధి పొందుతున్నారని అన్నారు.అనేక ఏళ్లుగా ప్రభుత్వ భూముల్లో పండ్ల చెట్ల పెంచుతూ జీవనోపాధి పొందుతున్నారు ఇతర పంటలు వేసి వ్యవసాయం చేసుకుంటున్నారు.కానీ ప్రభుత్వం ఇప్పటివరకు రెవెన్యూ రికార్డులలో పేద రైతుల పేర్లు ఎక్కించలేదు అని అన్నారు అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వం భూములు కాస్తులో ఉన్న పేద రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతుల పక్షాన ఆందోళన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు శ్రీనివాస్,గ్రామ రైతులు నాగమణి, నర్సవ్వ,కాశవ,లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైద్యము ప్రజలకు అందుబాటులో ఉండాలి

- పోరాటాలోనే కాదు సేవా కార్యక్రమాల్లో సిపిఎం ముందుంటుంది
- సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ఉచిత మెడికల్ క్యాంపు
- మెడికల్ క్యాంపు ప్రారంభించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,చుక్క రాములు





**సంగారెడ్డి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో స్థానిక రామచంద్ర రెడ్డి నగర్ లో సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చుక్క రాములు హాజరై,ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ..దేశంలోనే సిపిఎం పార్టీ ప్రజల సంక్షేమం కోసం ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించే పార్టీ ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వైద్యం పూర్తిగా కార్పొరేట్ మహిమ అయిందని అన్నారు పేద ప్రజలకు వైద్య అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఆలోచన చేసి ప్రజల ఆరోగ్యాల కోసం కూడా ఆలోచన చేసే విధంగా చూడాలని అన్నారు.హెూప్ న్యూరో కార్డియా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రాజేష్ మరియు నర్సులు ఫార్మసిస్టులు సిబ్బంది పాల్గొన్నారు. బిపి షుగర్ టెస్టులు ఉచితంగా చేసి మం దులు అందజే శారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం.అడివయ్య ,జిల్లా కార్యదర్శి జయరాజు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్,సంగారెడ్డి కార్యదర్శి ఎం.యాదగిరి, సిపిఎం నాయకులు రాజు,నర్సింలు, కృష్ణమూర్తి, పద్మమ్మ, మనీ,సురేఖ రజితతదితరులు పాల్గొన్నారు.



# చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించాలి

**రేగోడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రేగోడ్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం మెదక్ జిల్లా ఆధ్వర్యంలో "మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్"ను జడ్పీ.హెచ్.ఎస్,రేగోడ్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా" మండల విద్యాధికారి "గురునాథ్,ప్రశ్న పత్రాలను ఓపెన్ చేసి పరీక్ష ప్రారంభించారు.పరీక్ష అనంతరం విజేతలుగా సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.విజేతలుగా ఈ/ఎంలో

1. శ్రీజ జైన్ టీజీఎంఎస్ రేగోడ్
2. జి.నందిని టీజీఎంఎస్ రేగోడ్
3. ఎం.అశ్విని టీజీఎంఎస్ రేగోడ్

**తెలుగు మీడియంలో**

1. ఎం.సౌమ్య జడ్పీహెచ్ఎస్ రేగోడ్
2. కే.వంశీ వర్ధన్ జడ్పీహెచ్ఎస్ రేగోడ్
3. బి.గణేష్ జడ్పీహెచ్ఎస్ గజవాడ

అనంతరం ప్రధానోపాధ్యాయులు "సుశీల" మాట్లాడుతూ..సాంఘిక శాస్త్రం చదివి సమాజంలోని విలువ లను తెలుసు కోవాలని సూచించారు.సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. టాలెంట్ టెస్ట్ యొక్క ప్రాముఖ్యత ను తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సంజీవ్, పరిపూర్ణం, మల్లేశం, ప్రభాకర్,అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాల పై ప్రజావాణిలో ఫిర్యాదు



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ విద్యార్థి పరిషద్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా నగర అధ్యక్షుడు అఖిల్ మాటడుతూ ..నిజామాబాద్ జిల్లాలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ప్రభుత్వం నిర్దేశించిన రెండోవ శనివారం మరియు ఆదివారంతో సహా ఇతర అన్ని సెలవుల రోజులను విద్యార్థులకు అందించకుండా, తరగతులు నిర్వహిస్తూ.. విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు.ఈ సమస్య విద్యాధికారి( డీఈవో) మండల విద్యాధికార (ఎంఈఓ)కు అనేక సార్లు తెలియజేసినపటికి పటిపటనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని,వారి మానసిక ఒత్తిడిని తగ్గించేలా,పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనలను పాటించని పక్షంలో పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని, శ్రీచైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి తెలియజేయడం జరగింది.ఈ కర్యకమంలో తెలంగాణ విద్యార్థి పరిషద్ నాయకులు ప్రణయ్,సాయి,సుజిత్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక వైన్స్ నుండి అక్రమ మద్యం తరలింపు

- పట్టుకున్న పోలీసులు
- ఆటోను పోలీస్ స్టేషన్ కు తరలింపు
- ఎక్సైజ్ అధికారులతో కేసు చేయిస్తామన్న పోలీసులు



**రేగోడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మెదక్ రేగోడ్ వినాయక వైన్స్ నుండి అక్రమ మద్య నిలువలను జోరుగా కొనసాగించేందుకు రేగోడు లోని వినాయక వైన్స్ యజమానులు మండలంలోని పలు గ్రామాలకు అక్రమ మద్యాన్ని ఆటోల తరలిస్తుండగా మర్పల్లి గ్రామ సమీపంలో ఆటోను పోలీసులు పట్టుకున్నారు. సుమారు రూ.3 లక్షల విలువ చేసే మద్యం ఆటోలో ఉండడంతో పోలీస్ స్టేషన్లో భద్రపరిచి ఎక్సైజ్ అధికారులకు అప్పగిస్తామని స్థానిక ఏఎస్ఐ మల్లయ్య తెలిపారు.పలు సిసి కెమెరా నిగాలో ఈ ఆటో ఆటో తరలిస్తున్న దృశ్యాలు నమోదు అయ్యాయి.కాగా ఎక్సైజ్ అధికారులకు అప్పగించి కేసు నమోదు చేయిస్తామని తెలిపారు. రేగోడు మండలంలో బెల్ట్ షాపులకు మద్యాన్ని తరలించి ఇక్కడి వైన్స్ యజమాని ఒక్కో బాటిల్ పై పది రూపాయలు అధికంగా తీసుకుని లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. నెలలు తరబడి ఇలాగ కొనసాగిస్తూ,అధికారులకు మామూలు కిక్కును ఉండడంతో మండలంలో ఇదంతా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.మండలంలోని అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులు అధికంగా కొనసాగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.అక్రమ సిట్టింగ్లను అరికట్టే అధికారులు అక్రమాలకు ప్రోత్సహించడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మందుకలవాటైన మందుబాబులు బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు కొనుగోలు చేసి మద్యం సేవించడంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టుకుపోతున్నాయి మద్యం పట్టుకొని పోలీస్ స్టేషన్లో పెట్టిన ఈ కేసు ను దాటు వేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేశారు. అక్రమార్కులకు అధికారులు కొమ్ము కాయడంతో అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇక అక్రమ మద్యం పట్టుకున్న విషయంపై కేసు నమోదు అధికార స్పందనపై వేచి చూద్దాం..!

# ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

- చౌడాపూర్ కులకచర్ల మండలాల ఎస్ఐ అన్వేష్ రెడ్డి
- న్యూసెన్స్ చేస్తే చర్యలు తప్పవని పోలీస్ వారి హెచ్చరిక
- నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కల్పించవద్దు
- న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ నిర్వహించుతాం కేసులు నమోదు చేస్తాం



**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** న్యూ ఇయర్ వెడుకల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఉమ్మడి మండల ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు. పోలీసు శాఖ తరుపున ఉమ్మడి మండలల గ్రామ ప్రజలందరికి ముందస్తు నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని క్రింది సూచనలను పాటించవల్సిందిగా కోరడం జరిగింది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే వారు ఆ వాహనాలను వేగంగా,నిర్లక్ష్యంగా, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి,సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకొవాలని కోరారు. న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, మరియు అతివేగం/ ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు,త్రిబుల్ రైడింగ్ నడిపే వారిపై నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. 31వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ, పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. నూతన సంవత్సర వేడుకల గురించి ఎవరికి ప్రత్యేకమైన కార్యక్రమాలకు, లేదా ఈవెంట్లకు పోలీస్ శాఖ ఎటువంటి అనుమతులు జారీ చేయలేదన్నారు. ఎవరైనా సరే నిబంధనలు ఉల్లంఘించి నూతన సంవత్సర వేడుకల పేరుతో ఈవెంట్స్ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తే, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. డిజె సౌండ్ సిస్టమ్స్ పెట్టి శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తూ, వృద్ధులకు, పేషంట్లకు, పిల్లలకు ప్రాణహాని కలిగే విధంగా చేసే వారిపై కూడ కఠిన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి, వాహనాలను/ఎక్విప్మెంట్ లను సీజ్ చేసి జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకొన బడుతుందని తెలిపారు. పై విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి పూర్తి శాంతియుత,ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపు కోవాలని ఎస్ఐ అన్వేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**పోలీసుల నిబంధనలు**

- మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయనున్నారు.
- మైనర్లకు బైక్లు ఇవ్వడంతో ప్రమాదాలు జరగవచ్చు. తల్లిదండ్రులు మైనర్లకు బైక్లు ఇవ్వవద్దు. పోలీసులకు పట్టుబడితే కేసులు నమోదు చేస్తారు అన్నారు.
- అతి వేగంగా వాహనాలు నడిపితే జరిమానాతోపాటు చర్యలు ఉంటాయి. భారీ శబ్దాలు చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడపొద్దు.
- గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీ వంటివి చేపట్టవద్దు.
- రోడ్లపై బాణాసంచా కాల్చవద్దు. మైక్లు ఎక్కువ సౌండ్ పెట్టి ఇబ్బంది పెట్టవద్దు.
- డీజేలపై నిషేధం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వాడితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.
- గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీ వంటివి చేపట్టవద్దు.
- రోడ్లపై బాణాసంచా కాల్చవద్దు. మైక్లు ఎక్కువ సౌండ్ పెట్టి ఇబ్బంది పెట్టవద్దు.
- డీజేలపై నిషేధం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వాడితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.
- రాత్రి వేళల్లో ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లను తీసివేసి వాహనాలను నడుపుతూ శబ్ధకాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తారు.
- బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నిషేధం. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం తాగితే పోలీస్ చర్యలు ఉంటాయి.
- ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకోవాలి

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి. ఉమ్మడి మండలల ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకునేలా సూచనలు వేడుకల సందర్భంగా పెట్రోలింగ్, డ్రంకెన్ డ్రైవ్లు ముమ్మరంగా నిర్వహించనున్నాం. ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల్లోపు వేడుకలు ముగించుకోవాలి.

# దూసుకొస్తున్న హైవే నిర్మాణ పనులు....!





- హైవేతో ముంచుకొచ్చిన ముప్పు
- ఇళ్ళు షాపులు కోల్పోతున్న బాధితుల ఆవేదన
- కళ్ళు తెరవని అధికారులు

**వాజేడు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 163 జాతీయ రహదారి నిర్మాణం జగన్నాధపురం జంక్షన్ నుండి అంతరాష్ట్ర చెకపోస్ట్ వరకు రహదారి పనులు ప్రారంభించారు. జగన్నాధపురం చెరుకూరు సమీపంలోని ప్రజలకు గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. జాతీయ రహదారి విస్తరణ కోసం నిర్మించిన కట్టడాలు నేలమట్టం అవుతుంటే ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.ఆ ప్రాంత ప్రజలు మధ్య తరగతి కుటుంబాలకు చెందినవాళ్ళే రెక్కల ముక్కల కష్టం చేసుకొని ఇళ్లు,షాపులు నిర్మించుకున్నాం మా కళ్ళముందే నేలమట్టం అవుతుంటే తిండి-నిద్ర ఒంట పట్టడం లేదని భాధితులు కన్నీటి పర్యంతమవుతున్నారు. రూపాయి రూపాయి కూడా బెట్టుకుని కట్టుకున్నాం రాత్రనకా, పగలనకా కష్టం చేసి ఇళ్లు,షాపులు కట్టుకున్నాం. మా ఇళ్లను కూల్చొద్దు మీకు పుణ్యం ఉంటుంది .మాకు ఉపాధి కల్పించే షాపులను నేలమట్టం చేసి మా కడుపు మీద కొట్టొద్దు అంటూ ఎంత ప్రాదాయపడిన అధికారులు మాత్రం కనికరించలేదు. కూల్చిన నుండి కంటికి నిద్ర లేదు. కడుపుకు అన్నం లేదు.కారిన కన్నీరు ఆగడం లేదు.బాధితుల ఆవేదన సుమారు35కి పైగా ఇల్లు జాతీయ రహదారి విస్తరణలో కోల్పోవాల్సి వచ్చింది.అని బాధితులు కన్నీటి పర్యతవ య్యారు. సర్వే జరిగిన నుంచి ఇళ్లను,షాపులను కూల్చి వేస్తుంటే...తిండి నిద్రలు కరువయ్యాయి. ఎలాగైనా కూల్చిన మా బ్రతుకు పునాదులకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వ అధికారుల్ని చేతులు జోడించి వేడుకున్నారు.జాతీయ రహదారి అనేది 35 మీటర్ల రోడ్డు నిర్మాణానికి తీస్తే మా ఇండ్లు షాపులు కోల్పోవు. ఇప్పుడు 35 ఇల్లు పైచిలుకు ఇల్లు పోతున్నాయి .దాదాపు 20 ఏళ్ల నుంచి ఇక్కడే ఉంటున్నాం ఇటీవలే లక్షలు పెట్టి ఇల్లులు కట్టుకున్నాం. మా బ్రతుకులు అప్పులపాలయ్యాయి అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వాజేడు మండల రహదారి నిర్మాణం కోసం ఇటీవలే కేంద్రం రూ.80కోట్ల పైచిలుకు నిధులను జగన్నాధపురం జంక్షన్ నుండి అంతరాష్ట్ర చెకపోస్ట్ చెరుకూరు మీదుగా చత్తీస్గడ్ రహదారికి కలుస్తుంది. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదంటున్న స్థానికులు,తమను రోడ్డున పడేసే ప్రగతి వద్దని వేడుకుంటున్నారు. ఇప్పటికైనా రోడ్డు ప్రణాళికలో మార్పులు చేసి కూల్చినవాటికి నష్టపరిహారం చేయాలని మండల వాసులు కోరుకున్నారు.

# 124 డివిజన్ బీజేపీ అధ్యక్షుడి రేసులో చిన్నగొళ్ళోల్ల రాజు



**కూకట్ పల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అంచలంచలుగా ఎదుగుతున్న సందర్భంలో,పార్టీ అధిష్టానం డివిజన్ పదవుల ప్రతిపాదన కొలిక్కి వచ్చే తరుణంలో 124 డివిజన్ భారతీయ పార్టీ డివిజన్ కమిటీని ఎన్నుకోవాల్సి ఉన్న క్రమంలో స్థానికంగా డివిజన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న చిన్నగొళ్ళోల్ల రాజు అనునిత్యం ప్రజలకు,కార్యకర్తలకు మరియు పార్టీ పెద్దలతో మంచి సమన్వయంతో వ్యవహరిస్తూ స్థానిక సమస్యల విషయంలో ప్రజా సమస్యల పైన పోరాడుతూ..బీజేపీ పార్టీ ఎదుగుదలకు తోడ్పడుతున్న వ్యక్తి కావడంతో విశ్వసనీయ సమాచారం ప్రకారం భారతీయ జనతా పార్టీ 124 డివిజన్ అధ్యక్షుడి పదవి రేసులో చిన్నగొళ్ళోల్ల రాజు కూడా ఉన్నాడని తెలిసి వస్తుంది.పార్టీ నిర్ణయం వెలువడే వరకు కార్యకర్తలు కండ్లలో ఒత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు.

## కొండాపూర్ లో పంచాయతీ కార్మికుడు అదృశ్యం



**రేగోడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మెదక్ జిల్లా రేగోడు కొండాపూర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడు అదృశ్యమైనట్లు పోలీసులు సోమవారం తెలిపారు. రేగుడు ఏఎస్ఐ మల్లయ్య కథనం ప్రకారం రేగోడు మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన హరిజన్ నాగయ్య(45) కొండాపూర్ గ్రామ పంచాయతీలో పరిశుద్ధ కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఈనెల 29 ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు.ఇంటి నుంచి వెళ్ళినప్పుడు లేత ఆకుపచ్చ రంగు షర్టు నీలి తెలుపు రంగు లుంగీ ధరించి ఉన్నాడని ఎత్తు 5.5 ఫీట్స్ కలిగి నలుపు రంగులో ఉంటాడని తెలిపారు. కుమారుడు దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర పీఆర్.టి.యు 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ రాష్ట్ర పీఆర్ టి యు 2025 క్యాలెండర్ ఆవిష్కరణ. సిరికొండ మండల పీ.ఆర్.టి.యు 2025 క్యాలెండర్ ను ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి మరియు ఎంఈఓ పి.రాములు నాయక్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తారాచంద్ నాయక్,పిఆర్టియు మండల అధ్యక్షుడు మోజీరామ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు డి.లాల్ సింగ్,బి.సతీష్ గౌడ్,రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు డి.లక్ష్మారెడ్డి,పి.నరహరి, మధుసూదన్,గోపి,ఎ.జ్యోతి, మండల అసోసియేషన్ అధ్యక్షుడు పి.శంకర్,తదితరులు క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశ వ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలి



- గిరిజన సంక్షేమ సంగం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్

**సంగారెడ్డి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గిరిజన సంక్షేమ సంగం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ సోమవారం సంగారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో 15 కోట్లు జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో కులాల వారి మతాల వారీగా వారి వారి పండుగలకు, వారి గురువుల జయంతి కి ప్రతి ఒక్కరికి సెలవులు ప్రకటించింది. బంజారాలకు మాత్రమే సెలవు లేదు భారతదేశంలో ప్రత్యేక వేష, భాష సాంస్కృతి సాంప్రదాయం గల జీవన విధానం కలిగి ఉన్నారని తెలిపారు.బంజారా జాతి వారు 29 రాష్ట్రాలలో ఏకైక లంబాడ భాషలో మాట్లాడే జాతి లంబాడ జాతి అలాంటి వారిని ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషిచేసి బంజారాలను చైతన్యపరిచి దశ - దిశ చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేసిన బంజారాల మార్గదర్శి మత మార్పిడిలను అరికట్టడం క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మద్యపానానికి దూరంగా బంజారాలను భక్తి మార్గంలో నడిపించిన బంజారాల ఏకైక గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద సాంస్కృతి సాంప్రదాయాలతో పెద్ద ఎత్తున మహా బోగ్ బండార్ పూజాలను నిర్వహించుకుంటారని అట్టి రోజును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.సంత్ తపస్వి రామ్ రావ్ మహారాజ్,కు భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజ సంఘాల నాయకులు లకావత్ కుమార్ నాయక్, అశోక్, సురేష్ నాయక్,మోహన్ నాయక్,కవిరం, సుభాష్ నాయక్, శ్రీకాంత్ నాయక్ ఓంకార్ లు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకల పేరుతో ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్



**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో సోమవారం ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ..న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పేరుతో మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు.అదేవిధంగా రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ కేక్ కట్టింగ్ చేయరాదన్నారు.ఈ కొత్త సంవత్సరం సందర్భంగా ఎవరైనా రోడ్ల మీద కానీ,గల్లిలలో కానీ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు .డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కేసు నమోదు చేసి జైలుకు పంపుతమన్నారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తెలిపారు.ఈ కొత్త సంవత్సరం వేడుకలు ఇంట్లోనే వారి వారి కుటుంబాలతో కలిసి జరుపుకోవాలని కోరారు.ప్రతీ ఒక్కరూ కూడా ఈ కొత్త సంవత్సరం లో సుఖ సంతోషంతో ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు క్షేమంగా ఉండాలని అన్నారు.మండల ప్రజలందరికీ అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ మంత్రి ఫరీదుద్దీన్ కు ఘన నివాళులు

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మొహమ్మద్ ఫరీదుద్దీన్,3వ వర్ధంతి కార్యక్రమంలో రాయికోడ్ మండల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఛైర్మెన్ అంజయ్య,సిద్దనా పటేల్,సుల్తాన్ సాబ్,బస్వారాజ్ పటేల్ ,మండల ప్రెసిడెంట్ బాలాజీ, నర్సింలు,కేదార్నాథ్ పటేల్, నాగిశెట్టి, నసీర్, బాసిత్,హన్మగౌడ్,సింగీతం,నసీర్, మనూ ్ర్,యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ మొయిన్ పాల్గొన్నారు.



# మండల స్థాయి సోషల్ టాలెంట్ పరీక్షలు

- విజేతలకు బహుమతులు ప్రధానం

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అల్లాదుర్గంమండల స్థాయి సాంఘీకశాస్త్ర ప్రతిభా పాఠవ పరీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ధనుంజయ హాజరై పరీక్షను పరిశీలించారు.ఈ పరీక్షకు మండలంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలల నుండి ఇంగ్లీష్ మీడియం 12 మంది, తెలుగు మీడియం 14మంది విద్యార్థులు హాజరయ్యారు.ఈ పరీక్షలో ఇంగ్లీష్ మీడియంలో ముస్లాపూర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు ప్రథమ స్థానంలో అఖిల్,ద్వితీయ స్థానం తేజశ్రీ,తృతీయ స్థానం నవదీపలు నిలిచారు.తెలుగు మీడియం ప్రథమ స్థానం భవాని, ముస్లాపూర్,ద్వితీయ స్థానం సవిత కేజీబీవీ అల్లదుర్గం,తృతీయ స్థానం మమత జెడ్.పి.హెచ్.ఎస్ అల్లాదుర్గం విద్యార్థిని విద్యార్థులు సోషల్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచారు.జిల్లా స్థాయిలో జనవరి 4న జరిగే పరీక్షకు వీరు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు పిచ్చయ్య, సుదర్శన్,ఆసియ బేగం,సంతోష్ , స్వప్న,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.





# కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన బ్రీజా కార్ కారు

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన కారు.నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం చిన్న వాల్గట్ గ్రామములోనీ చెరుకుపల్లి ఆదర్శ్ రెడ్డికి చెందిన కారు దగ్ధం అయ్యింది .ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో సిరికొండ సబ్ స్టేషన్ నుండి సింగల్ ఫేస్ కరెంటు నుండి త్రీ ఫేస్ కరెంటు మార్చిన సమయంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో మెరుగులు ఎగిరి టీఎస్ 16 ఎఫ్ కె 4578 బ్రీజా కార్ బానట్ పై పడడంతో ముందరి భాగం పూర్తిగా దగ్ధం అయ్యింది. ఇంటి ఆవరణలోని కిటికీలకు,మెస్ డోర్లకు అగ్ని మంటలు అంటడంతో వెంటనే బాధితుడు సిరికొండ సబ్ స్టేషన్ కు కాల్ చేసీ కరెంటు నిలిపివేయడం జరిగింది. చుట్టుపక్కల వ్యక్తుల సహాయంతో మంటలు ఆర్పడం జరిగింది.ఈ విషయం పై బాధితుడు ఆదర్శ్ రెడ్డిని చరవాణిలో సంప్రదించగా ఆయన వివరణ ఇస్తూ కొద్దిపాటి సమయంలోనే మంటలు ఎక్కువ చెలరేగడంతో నా పిల్లలు,భార్య, అమ్మ, నానమ్మలను బయటకి పంపించి కరెంట్ నిలిపి వేయించి మంటలను చుట్టుపక్కల వారి సాయంతొ నీరు,ఇసుకతో చల్లి మంటలను ఆర్పడం జరిగిందని,ఈ విషయం పైన సిరికొండ పోలీసు వారికి సమాచారం ఇవ్వడంతో సిరికొండ ఎస్ఐ ఎల్.రామ్ వచ్చి ఎలా జరిగిందో,వివరాలు అడిగి తెలుసుకున్నారని ఆయన అన్నారు. ఇక్కడలో,హై ఓల్టేజ్ ద్వారా ఈ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఉండవచ్చునని అన్నారు.ఈ సంఘటనలో ఆస్తి నష్టం మాత్రమే జరిగిందని అన్నారు.



# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తర ఫ్ చేయాలి

**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిపిఐ,సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని దేశ ప్రజలకు అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని షాపూర్ నగర్ లో నిరసన ర్యాలీ లిమతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం,సిపిఐ మండల కార్యదర్శి ఉమా మహేష్,కీలుకానీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తక్షణమే ఆయనను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.అమిత్ షా ఖబడ్దార్ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మతోన్మాదం నశించాలి.అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం సిపిఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన స్వరంతో మాట్లాడడం తన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. తక్షణమే అతన్ని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన




నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ఈ దేశ పౌరులపై ఉందని భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు హిందుత్వ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు.అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు మతతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు.ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం లౌకికత్వాన్ని హరించేలాగా ఉన్నాయని మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా ఈవిద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి,ఈ.దేవదానం,డి.కరుణాకర్ కే శీను తిమ్మప్ప,భాష సిపిఐ మండల నాయకులు నరసింహారెడ్డి,రాము చంద్రకాంత్, బోనాల కనకయ్య,గుర్రప్ప,సుంకి రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్లాట్లను లబ్ధిదారులకే ఇవ్వాలి

- లబ్ధిదారులను విస్మరిస్తే ప్రజల ప్రతిఘటన తప్పదు
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి ఆర్.రమేష్ హెచ్చరిక



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండలో పంపిణీ చేసిన సిరికొండ ఇందిరమ్మ ప్లాట్లను లబ్ధిదారులకే ఇవ్వాలని, లబ్ధిదారులను విస్మరిస్తే ప్రజల ప్రతిఘటన తప్పదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి ఆర్.రమేష్,డిమాండ్ చేశారు.సిరికొండ మండల కేంద్రంలో గల ప్లాట్లలో ఇల్లాస్థలాలు పొందిన నిరుపేదలకు ఇట్టి ప్లాట్లను ఇచ్చి ఇందిరమ్మ సిరికొండ మండల కేంద్రంలో 2005లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లస్థలాలు 160మంది లబ్ధిదారులకు ఇచ్చింది.ఇచ్చి ఇప్పటికి 20సంవత్సరాలకు పైగా అయింది.కొంత మేరకు డబ్బులను ప్రభుత్వం ఇవ్వగ,మరికొన్ని డబ్బులను లబ్ధిదారులు ఇచ్చారు. ఇట్టి స్థలంను కేటాయించి పట్టాసర్టిఫికెట్స్ సహితం అందజేశారు.తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఈ లబ్ధిదారులకు పట్టాసర్టిఫికెట్స్ ఉన్నందున డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించి ఇస్తాం అని ప్రకటించి నిర్మాణంకు కూడా పునుకున్నది.ఇలా ప్లాట్స్ వస్తాయి అని గంపెడు ఆశతో ఎదిరి చూస్తుంటే ప్రస్తుతం వీళ్లకు శాటగోపం పెట్టె కుట్రలు జరుగుతున్నాయి.లబ్ధిదారులకు అన్యాయం చేసే విధంగా కనిపిస్తుంది.ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్స్ లబ్ధిదారులకె ప్లాట్స్ ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నమన్నారు.లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకూ పూనుకుంటాం అని ఆయన హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్, మండల నాయకులు ఆర్.దామోదర్, జి.సాయరెడ్డి,ఈ. రమేష్,కె.అశిష్,బి.ఆర్.బొర్రన్న, ఎస్ .కె.జహిరబీ, ఐ.రాజవ్వ,మేర. విజయ,ఓ.అశోక్,కె.వజ్రవ్వ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ పేరిట సైబర్ నేరస్తుల వల...!

- గ్రీటింగ్స్ అంటూ మోసాలు..మెసేజ్, లింక్స్ పై క్లిక్ చేయొద్దు
- ప్రజలకు పలు సూచనలు చేసిన అల్లాదుర్గం సర్కిల్ సిఐ రేణుక రెడ్డి



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సైబర్ నేరగాళ్లు న్యూ ఇయర్ పేరిట మోసాలకు వల వేశారు.సైబర్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అల్లాదుర్గం సర్కిల్ సిఐ రేణుక రెడ్డి అన్నారు. సైబర్ నేరగాళ్లు ఆకర్షణీ యమైన న్యూ ఇయర్ గ్రీటింగ్స్ అంటూ మోసాలకు పాల్పడుతున్నారని ఆమె చెప్పారు. సోషల్ మీడియాలో విస్తృతంగా వస్తున్న యాడ్లకు,వాట్సాప్ లకు, టెలిగ్రామ్ గ్రూపులలో వస్తున్న మెసేజ్ లకు లింక్ లను తొందరపడి ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని ఆమె సూచించారు.లింక్ క్లిక్ చేస్తే వచ్చేది గ్రీటింగ్ కాదని మాల్ వేర్ అని అన్నారు.ఏ మెసేజ్ లు వచ్చిన పదిసార్లు ఆలోచన చేసి లింకులను క్లిక్ చేయాలని అన్నారు.సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి కొత్త ఏడాదిని ఆనందంగా ఆరంభించి సైబర్ నేరాలపై పోలీసులు ఇస్తున్న సూచనలను,సల హాలను పాటించాలని అన్నారు.

## డిసెంబర్ 31న రాత్రి శాంతి భద్రతలకు భంగం బాటిలకుండా ప్రతి పౌరుడు సహకరించాలి

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో డిసెంబర్ 31న రాత్రి నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని వైన్స్,కల్లు దుకాణాలకు రాష్ట్ర ప్రభుత్వము నుండి అనుమతి పొందిన సమయం వరకే మద్యం విక్రయించాలని నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఐపీఎస్ సిహెచ్ సింధు శర్మ, 31 డిసెంబర్ సందర్భంగా పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.అలా కాకుండా ప్రభుత్వము నుండి అనుమతి పొందిన సమయం దాటిన తరువాత "మద్యం " విక్రయించిన లేదా " మద్యం" విక్రయిస్తున్నట్లు తెలిసిన అట్టి షాప్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్స్ ను రద్దు పరిచేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి తగు నివేధిక ను సమర్పించడం జరుగుతుంది.అంతే కాకుండా బార్లు, రెస్టారెంట్లు, మొదలగు వాటిలో అనుమతిపొందిన సమయం మించి వినియోగదారులను అనుమతించి ఉండనివ్వరాదు. మరియు బార్లు,రెస్టారెంట్లు తెరచి ఉంచిన వారిపై కూడా చట్టపరంగా కఠిన చర్య తీసుకొనబడును. ఎక్కడ కూడా పోలీస్ అనుమతి లేకుండా ప్రజలను భయాందోలనకు గురిఅయ్యే విధంగా క్రాకర్స్ మరియు " ఆర్.కె స్ట్రా " సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ ( డి.జె ) ఏర్పాట్లు నిషేధించడం జరిగింది. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్నవారికి ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశం గలదు. తప్పక పోలీస్ అనుమతి ఉండాలని నిజామాబాద్ నగరంలో ప్రత్యేకంగా 20 టీం లను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. మరియు మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ద్విచక్ర వాహనం పై ఇద్దరికంటే ఎక్కువ మంది ప్రయాణించినవారిపై,యం.వి యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది.రాత్రి 12:30 తర్వాత ఎవ్వరైన రోడ్డు మీద ప్రజలు గుంపులు గుంపులుగా ఉన్నట్లయితే లేదా జనసంచారం ఉన్నట్లయితే,వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొనబడును షాప్ లలో లేదా బహిరంగ ప్రదేశాలలో సిట్టింగ్ లు ఏర్పాటు చేసిన అటువంటివారిపై కఠిన చర్యలు తీసుకొనబడును.ఆ రోజు రాత్రి వేడుకలు జరుపుకొనే ప్రజలు ఇతరుల స్వేచ్ఛకు భంగము కలుగకుండా ప్రవర్తించవలెను.శాంతి భద్రతలకు భంగము వాటిల్లకుండా ప్రతీ పౌరుడు పోలీసులకు సహకరించాలని తెలిపారు.




# మాజీ మంత్రి ఫరీదుద్దీన్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన ప్రముఖులు







**జహిరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మాజీ మంత్రి ఎండి.ఫరీదుద్దీన్ 3వ వర్ధంతి సందర్భంగా వారి నివాసం వద్ద వర్ధంతి కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ పాల్గొని ఆయన చిత్రం పటానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ..ఫరీదుద్దీన్ తో కలిసి మంత్రిగా పనిచేసిన గతన్ని గుర్తు చేసుకుని,వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారు మన మధ్య లేకపోయినా వారి ఆశయాలను వారి కుమారుడు తన్వీర్,ముందుకు తీసుకు వేళ్తున్నరని అన్నారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు హర్షద్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి.ముల్తాని,వివిధ మండలాల అధ్యక్షులు పి.రామలింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మక్షుద్,కండెం నర్సిములు,కాంగ్రెస్ నాయకులు ఖాజా,హుగ్గెలి రాములు,మొయిజ్,జేజే జావీద్,తదితరులు పాల్గొన్నారు.